క్లుప్తంగా

ఎంపీ కోటగిరిని కలిసిన వ్యవసాయ శాఖ జేడీ



ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వ్యవసాయశాఖ జేడీ షేక్ హబీబ్

దెందులూరు: ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారిగా బాధ్యతలు చేపట్టిన షేక్ హబీబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. చిత్తూరు నుంచి తాను బదిలీపై వచ్చానని ఎంపీకి వివరించారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ లక్ష్యాల సాధనలో సమన్వయం, ప్రణాళికతో సేవలందించాలని సూచించారు.

డ్రెయిన్ల నిర్మాణం ప్రారంభం



తల్లాపురంలో డ్రెయిన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి

ఉంగుటూరు: తల్లాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయిన్ పనులను ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి పసుపులేటి నర్సింహరావు, వార్డు సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుబాబు మంజూరు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

రామన్నగూడెంలో ప్రచారం



రామన్నగూడెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఉంగుటూరు: రామన్నగూడెంలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. కైకరం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పుప్పాల గోపి, ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజకలు వివరించారు. రాబోయే ఎన్నికలలో వాసుబాబుకు ఘన విజయం అందించాలని కోరారు. ఎంపీటీసీ పంతులు వెంకన్న, ఏలూరు జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అనిల్, నాయకుడు కొరిపల్లి శ్రీను, ఉప సర్పంచి మట్టామురళి, నాయకులు ఎలిశెట్టి శ్రీనివాస్, గంజి ప్రభాకరావు, నక్క శ్రీనివాసరావు, సంపతి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పరిరక్షణకు కృషి చేయాలి



ట్రస్ట్ బోర్డు సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఆలయ ఇన్‌స్పెక్టర్ బీఎల్ నరసింహులు

భీమడోలు: దేవాలయాల పరిరక్షణ లక్ష్యంగా ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు తమ వంతు కృషి చేయాలని దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బీఎల్ నరసింహులు అన్నారు. గుండుగొలనులో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్‌గా వగ్వాల మీనాకుమారి అచ్యుతరామారావు, సభ్యులుగా దండు లక్ష్మీపతిరాజు, తుమ్మలపూడి గంగాభవానీ, గుల్లిపల్లి అన్నపూర్ణ, నేరెడుపల్లి సింహాచలం, నాగం సోమరాజు, నిట్టా వెంకట నరసింహులు, ఎం.రామానుజం మంగపతిఆచార్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులను పార్టీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదుండి సూర్యనారాయణరాజు, జిల్లా నాయకులు చిలువూరి సత్యనారాయణ రాజు, పెద్దలు కొండ హరిబాబు, దోకల సుబ్రహ్మణ్యం, దోకల మురళీ, నీలంశెట్టి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈవో వంశీ, నాయకులు వగ్వాల అచ్యుతరామారావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలి

గణపవరం: ఐదేళ్లలోపు వయస్సున్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని, రెండు చుక్కలు జీవితాంతం రక్షణ ఇస్తాయని పల్స్ పోలియో జిల్లా పర్యవేక్షణాధికారి ధనలక్ష్మి అన్నారు. మంగళవారం గణపవరంలో ఆమె పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి మాట్లాడుతూ గణపవరం పీహెచ్‌సీ పరిధిలో 32 పోలియో కేంద్రాల ద్వారా 3,500 మందికి పోలియో చుక్కలు వేసినట్లు ధనలక్ష్మికి వివరించారు. సీహెచ్‌వో జాలాది విల్సన్ పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలను లక్షాధికారులను చేసిన సీఎం జగన్

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



భీమడోలులో మహిళలకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందించిన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మల సొంతింటి కలను సాకారం చేయడంతోపాటు ఇచ్చిన మాటప్రకారం వారిని లక్షాధికారులను చేశారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు ఎంపీపీ ప్రాంగణంలో మంగళవారం నవరత్నాలు.. అందరికీ ఇళ్లు పథకంలో జగనన్న గృహ పట్టాలు పొందిన అక్కచెల్లెమ్మకు రిజిస్ట్రేషన్ పత్రాలను వాసుబాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పాము సునీత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 32లక్షల మంది పేద అక్కచెల్లెమ్మకు వేల కోట్ల రూపాయలు వెచ్చించి ఇళ్ల స్థలాలను ఇవ్వడమే కాకుండా వారి పేరుతో రిజిస్ట్రేషన్ చేసి సర్వహక్కులను అందించిన ఘనత జనగన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి హామీని నెరవేర్చి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పదిలపర్చుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళలను ఆకట్టుకునేందుకు చంద్రబాబు అండ్ కో హామీల వర్షం కురిపిస్తుందని, వాటిని నమ్మవద్దన్నారు. వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని కోరారు. అనంతరం మండల వ్యాప్తంగా 3,040 మంది ఇళ్ల స్థలాలు పొందగా వారిలో 2,551 మందికి రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను ఆయన పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, మండల పార్టీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, సర్పంచులు దాయం సుజాత, గుడివాడ నాగగౌతమి, మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీనివాసరావు, దండు శ్రీనివాస్‌వర్మ, సీహెచ్‌సీ చైర్మన్ చింతా రాము, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, ఎంపీటీసీలు ఆల్తి గోపి, గంటా శ్రీనివాసరావు, తోటకూర రామలింగరాజు, పాల్నాటి శ్రీను, దాసరి విజయభాను, గొండు కృష్ణ చైతన్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీనువాసరావు, సూర్యనారాయణ, తహసీల్దార్ జి.వరహాలయ్య, ఎంపీడీవో టి.స్వర్ణలత, కోఆప్షన్ సభ్యులు నాయకులు ఏపూరి రాంబాబు, దాట్లసుబ్బరాజు, ఆజామ్ పాల్గొన్నారు.

ఉంగుటూరులో 1,671 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

ఉంగుటూరు: ఉంగుటూరులో స్వర్గీయ డాక్టర్ పాతూరి శివన్నారాయణ కమ్మ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చేతులమీదుగా మంగళవారం ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలస్థాయిలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతి కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి రాబోయే ఎన్నికలలో జగనన్నకు అండగా నిలిచి, వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి ఘన విజయం అందించాలని కోరారు. రిజిస్ట్రేషన్ ఖర్చును ప్రభుత్వమే భరించి పూర్తి ఇళ్ల పత్రాలను లబ్ధిదారులకు అందస్తున్నట్లు తెలిపారు. వీటితో లబ్ధిదారులు బ్యాంకుకు వెళ్లి రుణం పొందే అవకాశం ఉంటుందని అన్నారు. సమావేశంలో తహసీల్దారు వెంకటశివయ్య, మండల అధ్యక్షుడు మరడ మంగరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు పుప్పాల గోపి, మండల సచివాలయాల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

శరవేగంగా బలివే వంతెన నిర్మాణం



బలివే వంతెన నిర్మాణ పనులకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : రెండు జిల్లాల ప్రజల చిరకాల కోరికను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీర్చారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదవేగి మండలం విజయరాయి శివారు ప్రఖ్యాతి గాంచిన బలివే వంతెన దశాబ్దాల కలను సాకారం చేస్తూ, రూ.18.33 కోట్ల నిధులతో వేగంగా కొనసాగుతున్న బలివే బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అధికారులను, కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే శివాలయం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని స్థానిక నాయకులకు, అధికారులకు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సూచించారు. ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గ ప్రసాద్, జెడ్పీ వైస్ చైర్మన్ పి విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, సొసైటీ అధ్యక్షుడు చళ్లగొళ్ళ భూస్వామి, తహసీల్దార్, ఎంపీడీఓ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

కొండలరావుపాలెంలో...

పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి ఏలూరు రూరల్ మండలంలోని గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక, కొక్కిరాయిలంక గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ప్రతి గడపకు వెళ్లి వివరించాలని సూచించారు. బూత్ కమిటీలు పగడ్బందీగా పనిచేయాలని అబ్బయ్యచౌదరి దిశా నిర్దేశం చేశారు. మండలంలోని రాయన్నపాలెంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి కోలాహలంగా ప్రారంభించారు. కొండలరావుపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో నుంచి భారీ మోటారు సైకిల్‌ల ర్యాలీతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాయన్నపాలెం వచ్చారు. ముందుగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన 1000 మెట్రిక్ టన్నుల గోడౌన్‌ను, మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించారు. గ్రామంలోని 200 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు, జెడ్పీ వైస్ చైర్మన్ పి విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, విజయరాయి సొసైటీ అధ్యక్షులు పాలడుగు పెదబాబు, స్థానిక సర్పంచ్ పర్వతనేని రమాదేవి, ఎంపీటీసీ మట్టా రాగిణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామారావుగూడెం చర్చికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

దెందులూరు: మండలంలోని రామావుగూడెం చర్చికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆర్థిక సాయం అందించారు. సంఘస్తులను, సంఘ పెద్దలను అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని, సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

పెదపాడు: గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని వడ్డిగూడెం, కొణికి, సత్యవోలులో మంగళవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావులో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రేషన్ వాహనం రావడం లేదని స్థానికులు తెలిపారు. దీంతో వెంటనే అధికారులతో మాట్లాడి వెంటనే వారికి సక్రమంగా రేషన్ అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వడ్డిగూడెంలో నిర్మిస్తున్న ఓహెచ్ఎస్ ట్యాంకు వద్దకు రహదారిని అభివృద్ధి చేయాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా గ్రామంలో ఉంటున్నామని ఇంటి పట్టాలు అందించాలని కోరడంతో ఆమె తహసీల్దార్, ఎంపీడీవోలతో మాట్లాడి ఇళ్ల పట్టాలు అందించాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సీహెచ్ రమేష్, పీఆర్ డీఈ లీలామోహన్, తహసీల్దార్ భావనారాయణ, ఎంపీడీవో జే తేజరతన్, స్థానిక నాయకులు తినాతి విజయ్, మాజీ ఎంపీటీసీ ఘంటసాల నాగేంద్రరావు, ముంగర రమేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

గణపవరం: పిప్పర విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కేశవరం ఎత్తిపోతల పథకం మరమ్మతుల నిమిత్తం పిప్పర సబ్‌స్టేషన్ పరిధిలోని ఈనెల 6వతేదీ బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. మల్లపరాజుపేట, కేశవరం, జల్లికాకినాడ, అప్పనపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇంటింటా పర్యటన

దెందులూరు: ఇటీవల ఉద్యోగాల్లో నియమితులైన (మినిమమ్ టైమ్ స్కేల్) ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యను, మౌలిక వసతులు, పథకాలను వివరిస్తున్నారు. మంగళవారం దెందులూరులో హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్లు ఎ.మాలతిదేవి, బీసీహెచ్ దుర్గమ్మ, రెడ్డి రామకృష్ణ, తోట ఎడ్వర్డ్ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లోనే చిన్నారులను చేర్పించాలని కోరుతున్నామని తెలిపారు.

'పది' పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



పెదపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల వినియోగాన్ని పరిశీలిస్తున్న సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సోమశేఖరరావు

పెదపాడు: పది పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ (ఏపీసీ) బీ సోమశేఖరరావు అన్నారు. మంగళవారం పెదపాడు జెడ్పీ హైస్కూల్‌ను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సోమశేఖరరావు మాట్లాడుతూ జిల్లాలో 27 పాఠశాలలు పీఎంశ్రీకి ఎంపికయ్యాయన్నారు. ఆయా పాఠశాలల్లో కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మాణం, ప్లే గ్రౌండ్ లెవెలింగ్ కోసం సుమారు రూ. 80లక్షల నిధులు విడుదల చేశామన్నారు. పీఎం శ్రీలో ఎంపికైన పెదపాడు పాఠశాలలోనూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మార్ట్ టీవీలు ఐఎఫ్‌పీ ప్యానళ్లు, బైజ్యూస్ ట్యాబ్‌లు, పాల్ ల్యాబ్, టోఫెల్ బోధన తదితర అంశాలను పరిశీలించామన్నారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సరఫరా చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పీఎం శ్రీకి ఎంపికైన ఒక్కొక్క పాఠశాలకు 5 కంప్యూటర్లు, ప్రింటరు ఇప్పటికే అందించామన్నారు. పాఠశాలలోని ఆర్వో ప్లాంట్‌ను తక్షణమే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలన్నారు. తొలుత అన్ని తరగతుల విద్యార్థులతో మాట్లాడారు. సైన్స్ కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరరీ, త్రాగునీటి వసతి టాయిలెట్స్, ఎండీఎం ప్లే గ్రౌండ్‌లను పరిశీలించారు. ఏపీసీ వెంట ఏఎంఓ రెడ్డి రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీ వెంకటేశ్వరరావు ఉన్నారు.

సాధికార మిత్రపై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి గొల్ల కిరణ్

దెందులూరు: మలకచర్లలో మహిళ వద్ద నుంచి రూ. 2.90 లక్షలు అక్రమంగా కాజేసి మోసం చేసిన టీడీపీ సాధికార మిత్రపై పోలీసులు తగు చర్యలు తీసుకోవడంతో పాటు బాధితురాలికి న్యాయం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి గొల్ల కిరణ్ కోరారు. మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి కొవ్వలి అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అమాయకుల వద్ద నుంచి డబ్బులు కాజేయడంతోపాటు బ్యాంకు ఖాతాలోని ఉపాధి కూలీ డబ్బులు సైతం స్వాహా చేసిన సాధికార మిత్రను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలు జరిగిన విషయాన్ని ఆధారాలతో లిఖితపూర్వకంగా దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని, పోలీసులు బాధితురాలికి న్యాయం చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు.

ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు



అప్పనవీడులో జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన డీఈఓ ఎస్ అబ్రహం

పెదపాడు: గణిత పాఠ్యాంశాల బోధనను పూర్తిచేయని ఉపాధ్యాయుడుకి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం షోకాజ్ నోటీసు జారీ చేశారు. పెదపాడు మండలంలోని కలపర్రు, అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు, 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో సంభాషించారు. అప్పనవీడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8 వతరగతి గణిత బోధన సిలబస్ పూర్తికాకపోవడంతో ఉపాధ్యాయుడు ఏ విజయసారధికి షోకాజ్ నోటీసు జారీ చేసారు. కలపర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఐఎఫ్‌పీ, బైజ్యూస్ ట్యాబ్ వినియోగాన్ని పరిశీలించారు. ఐఎఫ్‌పీలను పరిశీలించి విద్యార్థులను ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సబ్బితి నర్సింహమూర్తి, దేవినేని రమణ, డీఎస్ఓ శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు కే భీమయ్య, టీ పుష్పావతి పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్ సీపీ శ్రేణులు సిద్ధం



మహిళలకు పథకాలను వివరించి వారి మద్దతు కోరుతున్న స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగశేషు

నిడమర్రు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రెండోసారి వైఎస్సార్ సీపీ ఘన విజయం అందించేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి సంకు నాగశేషు అన్నారు. మంగళవారం మండలంలోని బావాయిపాలెం, క్రొవ్విడి, గుణపపర్రులో ఆయా గ్రామాల పార్టీ బాధ్యులు స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగశేషు, మాజీ ఎంపీపీ బేతు నాని, మాజీ వైఎస్ ఎంపీపీ నిమ్మల బాబురావు సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం పేరుతో సమావేశాలు నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వారంతా మీ కుటుంబానికి మంచి జరిగితేనే వైఎస్సార్ సీపీకి ఓటు వెయ్యండని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ వక్ఫ్‌బోర్డుజిల్లా చైర్మన్ డాక్టర్ జామ సర్పంచ్‌లు కూనపురాజు సత్యనారాయణ, దాసే ఝాన్సీ, ముత్యాల పద్మావతి బాలాజీ, పార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బయ్య, ధనుకొండ బుజ్జి, గాదే నాగేశ్వరరావు, దారబత్తుల సత్రయ్య, నీటసంఘం అధ్యక్షుడు వడ్డి పెదకాపు, మాజీ సర్పంచ్‌లు మండా స్కైలాబ్, రాముడు రాంబాబు, ముత్యాల చినసత్యానారాయణ, సంకు పద్మాకర్, వాసిన రాజు, బొబ్బిలి కిషోర్, గొర్రెల సింహాచలం, గొట్టుముక్కల విశ్వనాథరాజు, బొబ్బిలి త్రిమూర్తులు, బొబ్బిల పూర్ణచంద్రరావు, పుట్టపు ప్రసాద్, చిలికే వీరాంజనేయులు, కాకులపాటి పెదకాపు, ఎండీ షకీల్, ఎండీ సలీమ్, గాదె శంకరం, ఇంజమూరి సామేలు, ధనుకొండ రాము ఉన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణతో మెరుగైన ఉపాధి అవకాశాలు

- విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



పెదపాడు మండలంలోని వట్లూరు ఐటీఐలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: సాంకేతిక విద్యనభ్యసించిన యువతకు వివిధ అంశాల్లో మెరుగైన శిక్షణ అందిస్తే మెరుగైన ఉపాధి అవకాశాలు పొందుతారని ఉమ్మడి జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరు ఐటీఐ కళాశాలలో రూ. 1,73,73,000 వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు పద్మశ్రీ శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.70 లక్షల నిధులతో నిర్మించిన స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖపట్నంలో భవిత కార్యక్రమం శంకుస్థాపన ప్రత్యక్ష ప్రసారాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం కలిగిన యువత రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నారని, వారందరికీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి ఉజ్వల భవిష్యత్తు అందించే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంచి సంకల్పంతో భవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ డవలప్‌మెంట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి, యువతకు నైపుణ్య శిక్షణ- ఉపాధి కల్పించడం కోసం ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఉన్న 100 రైస్‌మిల్లలను ఆధునీకరించారని, సాంకేతిక పరమైన శిక్షణ కలిగిన వారికి 300 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఈ కార్యక్రమంలో భావనారాయణ, ఎంపీటీసీలు అరుణకుమారి, జె మరియమ్మ, ఆర్అండ్‌బీ ఈఈ కిశోర్, ఏఈ శేషుకుమార్, ఏపీ డబ్ల్యూడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సదాశివరావు, డీఈ ఏ కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ రజిత సిబ్బంది పాల్గొన్నారు.